
ఏనుగు నృత్యం
భారత దేశానికి ఒక పర్యటన

ఏనుగు నృత్యం

భారత దేశానికి ఒక పర్యటన

ఏనుగు నృత్యం

భారత దేశానికి ఒక పర్యటన

తాత గారు భారతదేశం నుండి వచ్చినప్పుడు,
చాలా చల్లగా ఉండెను.
అంజలి ఆయన కోసం ఒక ఉన్ని గుత్తి చేసింది.
రవి వారికి వెచ్చని చెప్పులు తెచ్చాడు.
"తాత, భారతదేశంలో చాలా వేడిగా ఉందా?" అడిగాడు రవి.

"అవును రవి, నిజంగా," అన్నారు తాతగారు.
"అక్కడ సూర్యుడు చాలా వేడిగా ఉంటాడు,
వంద కుటీరాలు కంటే ఎక్కువ వేడి.
ఉదయం, అతను ఆకాశంలో ఒక ఎర్ర బంతి వలె నెమ్మదిగా
కనిపించును,
తరువాత భయంకరమైన పులి వలె చాలా కఠిన ముగా ఉండును!



"రాత్రి సూర్యుడు ఎర్ర
మిరపకాయలను తింటాడు.
రోజులో చాలా వేడిగా మరియు
దాహముతో ఉంటూ
రోజంతా ఉరుముతూ మరియు
ఘర్జిస్తూ ఉంటాడు.
సాయంత్రం సమయంలో
ఆకసం లో తారలు పాలపుంత
లో మెరిసినప్పుడు, ఒక
గిన్నెకొబ్బరి పానీయాలు పాలు
త్రాగి ఆపై నిదురిస్తాడు."

తాత ప్రతి ఒక్కరికీ బహుమతులు తెచ్చారు:
అమ్మ కోసం నీలి రంగు చీర,
తండ్రి కోసం గంధపు చక్క డబ్బ,
అంజలికి వెండి గాజులు,
రవికి ఎరుపు మరియు బంగారు రంగు గాలి పటం.

తాతగారు మరియు రవి గాలిపటాన్ని పార్కుకు తీసుకెళ్ళారు.
"తాతగారు," రవి అడిగాడు "భారతదేశం లో గాలి ఎలా ఉంటుంది?"

"రవి, పశ్చిమ ఎడారి నుండి గాలి వచ్చినప్పుడు చాలా వేగవంతంగా నడుస్తుంది.
ఒక అడవి గుర్రం మాదిరిగా,గాలి అడుగులు, హుంకారము వలె ఉండును.
వీచే గాలి పిల్లల గాలిపటాలను పెరుక్కొనుచు వాటిని తీసుకొని పర్వతాల మీద ఎగురుతూ వాటిని సముద్రం వైపు దారితీస్తుంది."

"కొన్నిసార్లు గాలి నెమ్మదిగా నడుస్తుంది.చెట్లు మధ్య వ్రేలాడటం ద్వారా ముళ్ళు,ఆకులను శాంతింపచేసి నిదురపుచ్చుతుంది."

"వర్షం ఎలా ఉంటుంది?" ఇరువురు చెట్ల క్రిందకు వచ్చినప్పుడు రవి అడిగాడు.

"ఋతుపవన వర్షం చాలా వేగంగా వెండి తెర వేసినట్లు ఉంటుంది,అంజలి యొక్క వెండి గాజుల తెలుపు, నీటి ధార ఆకాశం నుండి జలపాతము వలె వస్తూ భూమి పై అద్దాల వల్లె మెరుస్తూ ఉండును. నీటి బిందువులు చిన్ని వెండి చేపల వలె త్రోసుకుంటూ ఉంటాయి.
ఈ వర్షపు చుక్కలు సూర్యకాంతి వచ్చినప్పుడు ఒక ఇంద్రధనస్సు ఆ.కా.శ.మం.త.టా. విస్తరిస్తుంది”

“అది నేను ఇక్కడ చుసే ఇంద్రధనస్సు లాగే ఉంటుందా?” అని రవి అడిగాడు.

"భరతదేశం లో రవి బాబు, ఇంద్రధనస్సు, ఏడు పట్టు చీరలు ఎండటానికి ఆకాశం లో ఒక అంచు నుండి మరొకదానికి వేలాడదీసి ఆరవేసినట్టు గా కనిపిస్తుంది. పుచ్చకాయ వంటి ఎరుపు, ధాన్యాల వంటి నారింజ రంగు, కుంకుమపువ్వు వంటి పసుపు, చిలుకల వంటి ఆకుపచ్చ, లకుముకి పిట్ట వంటి నీలము,

లోతైన సముద్రం లాంటి నీలము,
మరియు పిడుగుకు ముందు ఆకాశం
కనపడే ఆ నీలిరంగు. “



రవి తాతగరిని సరుకులు కొనటనికి సంత కు తీసుకు
వెళ్లెను. వారిరువురు నెయ్యి మరియు అల్లం; చేపలు
మరియు ధాన్యాల పప్పులు కొన్నారు.



మరియు పెరుగు మరియు దోసకాయ కొనుగోలు చేశారు.
రవి ఒక వెదురు వేణువు తీసుకున్నాడు.



"భారతదేశంలో మంచు ఉంటుందా, తాతగారు?" అడిగాడు రవి.
"అవును, రవి. ఉత్తరాన విస్తారమైన హిమాలయ పర్వతాలు ఉన్నాయి.
ఆ పర్వతాల శిఖరాలపై మంచు పెద్ద ఐస్ క్రీం వలె తెలుపు రంగు లో చల్లగా ఉండును.
ఆ మంచు పర్వత శిఖరాలను సూర్యుడు ఒక పులిలా మధ్యహ్న సమయాన ఉండగా చల్లగా ఉంచుతుంది."





విందు సమయంలో, వంటగది రుచికరమైన సువాసనతో నిండిపోయింది.
తల్లి మరియు అంజలి ఏలకులు మరియు లవంగాలతో ఒక కడాయిలో పప్పు వండారు.
చేపలు మరియు ఉల్లిపాయలు నెయ్యిలో బంగారు రంగు వచ్చు వరకు వేయించారు.
నాన్న పసుపు, జీలకర్ర, కొత్తిమీర కలిపి ఆ మిశ్రమన్ని చేపలు మరియు పెరుగు తో కలిపారు.

అంజలి అన్నం తెచ్చిపెట్టింది,
రవి పట్టిక పై పళ్ళాలను అమర్చాడు.
వారందరూ కూర్చుని తినడం
ప్రారంభించారు.



“తాతగారు," రవి అడిగాడు, "మీరు చాలా ముసలి వారా?",
"నిశ్శబ్దం, రవి," అని అమ్మ సద్దణచింది .
కానీ తాత గారు ఒక గట్టి నవ్వు నవ్వి ,
"అవును, రవి బాబు. నీవు చూసినట్లుగా, నేను
ముసలివాడిని

మరియు తోట మట్టి వంటి గోధుమ రంగు తో అక్రోటుకాయ
వలె నా ముఖం మీద ముడుతలు ఉంటాయి.
నేను ఇప్పుడు తక్కువ పళ్ళు కలిగి ఉన్నాను మరియు
సరిగా కూడా నమలు కాదు. కానీ ఉన్న వాటితో
సరిపెట్టుకుంటాను."

"మీరు ఎప్పుడైనా ఒక ఏనుగుని చూసారా తాతగారు?"
అని అంజలి అడిగింది.
"అవును, నేను చూశాను." తాతగారు చెప్పారు.
"నేను మీ వంటి బిడ్డగా ఉన్నప్పుడు దీపావళి పండుగ
ఉత్సవాలలో అలంకరించిన ఏనుగులను వూరేగింపు లో చూశాను.
రాజసం ఉట్టిపడే నెమలి నీలి రంగు పట్టు అంబారిలతో
అలంకరించబడి ఉండినవి.
ఆ ఏనుగులను రాకుమారులు సవారీ చేశారు."

“వీధుల్లో తండోపతండాలుగా జనం మరియు
ప్రతిచోటా మల్లె పువ్వులు;మల్లె పూల మాలలు
మరియు సువాసన వెదజల్లే పువ్వులు,మందార మొగ్గలు, తెల్లటి,
ఎరుపు మరియు పసుపు రంగులలో,
మా చెవులు వెనుక చెక్కుకునే వారము.
మేము కొబ్బరి మరియు బాదం తో చెసిన తీపి పదార్థాలను
తిని,రహదారులపై బాణసంచాని వెలిగించే వారము . తప్పెట్లు
తాళాలు గంటలు మరియు మేళాల యొక్క ధ్వని
ప్రతిధ్వనించేది.”



రవి తన వేణువును బయటకు తీసి, దాన్ని ఆడటం
మొదలుపెట్టాడు.
"ఇది నా ఏనుగు నృత్యం తాత గారు." అన్నాడు

తాతగారు నవ్వి, "ఇది ఉత్తమ నృత్యం. నీవు ఇంకా చాలా సాధన చేస్తే మరియు బహుశా ఒక రోజు ఏదైనా ఏనుగు నీ కోసం నృత్యం చేస్తుంది. "



భోజనం తరువాత, అంజలి రంగులు మరియు రంగు కలాలు తెచ్చింది. అప్పుడు తను మరియు రవి మరియు తాతగారు కలిసి భారతదేశము యొక్క పటాన్ని వేశారు."భారతదేశం యొక్క పరిమాణం," తాతగారు అన్నారు, "ఏనుగు యొక్క చెవి వంటిది." వారందరు ఆ పటంలో పులులు మరియు నెమళ్ళు మరియు మొసళ్ళను వేసారు మరియు ఏనుగుల చిత్రాలు, పాములు మరియు కోతుల చిత్రాలు తయారుచేశారు.

వారు గంగా నది మరియు మంచు విస్తరించిన హిమాలయాల శిఖరాలకు రంగు వేసారు. వారు పశ్చిమ ఎడారులు తూర్పున ఉన్న ఏనుగుల అడవులను దక్షిణాన ఒక భారీ పులి రూపంలో సూర్యుడు చిత్రాలను రూపొందించారు.

"తాతగారు,"
అన్నాడు మంచం మీద పడుకున్న రవి.
"మీరు నన్ను ప్రేమిస్తున్నారా?"
రవిని ఒడి లోకి తీసుకొని తాత,
"రవి బాబు, నీవు శిశువు వలె స్నేహపూర్వకుడవు,
చంపా పువ్వులు వలె సున్నితమైన వాడవు,
మామిడి రసం తీపి వలె ప్రీతి పాత్రుడవు
నేను నిన్ను చాలా ప్రేమిస్తున్నాను.
ఇక నిద్రపోయే సమయం వచ్చింది.

రవి నిద్రపోయాడు మరియు నిద్రలో అతను పచ్చని అడవి
గురించి కలలు కన్నాడు,
ఆ అడవి లో తెల్ల నదిలా వెన్నెల విస్తరించి ఉన్నది,
రాత్రి చీకటిలో గడ్డి లో నిలబడి ఉన్న ఒక భారీ కాయము
తల, కాళ్ళు ఆడించెను.

రవి తన వేణువును పెదవులపై పెట్టాడు
మరియు అతను ఆడటం ప్రారంభించిన వెంటనే
అతను ఒక ఏనుగును చూశాడు
నిశ్శబ్దంగా అది నాట్యము చేసెను





భారతదేశం గురించి

భౌగోళిక

భారతదేశం ఆసియాకు దక్షిణాన ఉంది మరియు భారత ఉపఖండంలో ఎక్కువ భాగం భారతదేశంలో ఉంది. ఇది ప్రపంచంలో ఆరవ అతిపెద్ద దేశం. దీని జనాభా వంద కోట్ల కంటే ఎక్కువ.

భారతదేశానికి ప్రధానంగా మూడు ఋతువులు ఉన్నాయి. ఈ ఋతువులు ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి కొద్దిగా భిన్నంగా ఉంటాయి. శీతాకాలం డిసెంబర్ నుండి ఫిబ్రవరి వరకు ఉంటుంది. మార్చి నుండి మే వరకు వాతావరణం పొడిగా మరియు వెచ్చగా ఉంటుంది. వర్షాకాలం జూన్‌లో మొదలవుతుంది, అప్పుడు దాదాపు అన్ని దేశాలలో చాలా వర్షాలు కురుస్తాయి. జూన్ నుండి సెప్టెంబర్ వరకు, ఋతుపవనాలు దక్షిణ దిశగా ఉంటాయి.

హిమాలయాలలో భారతదేశం నుండి భూటాన్, నేపాల్ మరియు టిబెట్ వరకు అనేక పర్వత శ్రేణులు ఉన్నాయి. ప్రపంచంలో ఎత్తైన శిఖరాలు, ఎవరెస్ట్, కె -2 మరియు కాంచన్‌జంగా హిమాలయాలలో ఉన్నాయి.

ప్రపంచంలోని అనేక నదులు గంగా, యమునా, సరస్వతి భారతదేశంలో ఉన్నాయి. గంగా అనేక హిందూ గ్రంథాలలో ప్రస్తావించబడింది మరియు ఇది హిందువులకు చాలా మతపరమైన ప్రాముఖ్యత. పిల్లలకు దాని నీటి తో పుణ్యావచనం చేసి పేరు పెడతారు. నీరు త్రాగడానికి మరియు అందులో స్నానం చేయడానికి వేలాది మంది వస్తారు. సరస్వతి ఇప్పుడు ఎండిపోయింది, కాని ప్రాచీన కాలంలో ఇది ఒక భారీ నది.

గోధుమలు, పత్తి మరియు బియ్యం ఉత్పత్తి చేసే ప్రధాన దేశాలలో భారతదేశం కూడా ఒకటి. ఉత్తర భారతదేశంలో ప్రజల ప్రధాన ఆహారం గోధుమలు, తూర్పు మరియు దక్షిణ దేశాలలో ప్రజలు ఎక్కువగా బియ్యం తింటారు. భారతదేశంలోని ప్రధాన నగరాలు న్యూ ఢిల్లీ, ఇది దేశ రాజధాని, ముంబై, కోల్‌కతా మరియు చెన్నై.

మతం మరియు సంస్కృతి

ఈ కథ యొక్క కుటుంబం హిందూ. హిందూ మతం దేశంలోని ప్రధాన మతం. ఈ మతం దేవుడు ఒక్కడు అని నమ్ముతారు కాని అతను అనేక స్త్రీ మరియు పురుష రూపాలను తీసుకుంటాడు. హిందువులు ఎక్కువమంది త్రిమూర్తులు అని పిలువబడే సృష్టి కర్త బ్రహ్మ రక్షకుడు విష్ణువు మరియు వినాశన కర్త మహేశ్వరులను ఆరాధిస్తారు. విగ్రహాలను తయారు చేసి హిందువులు తమ దేవుళ్ళను ఆరాధిస్తారు. పూజించేటప్పుడు, వారు విగ్రహాలకు పాలతో స్నానం చేస్తారు, పూలతో అలంకరిస్తారు. ఇస్లాం, సిక్కు, బుద్ధ, జైన, క్రిస్టియన్, పార్సీ, జుడాయిజం కూడా భారతదేశంలోని పలు మతాలు.

హిందూ మతంలో అనేక పండుగలు సూర్యాయనం బదులుగా చంద్రాయనం ప్రకారం జరుపుకుంటారు. ప్రజలు ఈ పండుగలను ఎంతో ఆనందంతో, ఉత్సాహంగా జరుపుకుంటారు. ప్రజలు రుచికరమైన వంటకాలు మరియు మిఠాయిలు తయారు చేస్తారు మరియు కుటుంబ సభ్యులు తమ స్నేహితులతో జరుపుకుంటారు.

హిందువుల ప్రధాన పండుగ దీపావళి, దీనిని దీపాల - పండుగ అని కూడా పిలుస్తారు. ఆ రోజు ప్రజలు లక్ష్మిని ఆరాధిస్తారు మరియు వారి ఇళ్లలో దీపం వెలిగిస్తారు. రాముడు రావణుడు అనే రాక్షసుడిని జయించి తన సుదీర్ఘ ప్రవాసాన్ని పూర్తి చేసి అయోధ్యకు తిరిగి వచ్చిన ఆనందంలో ఈ పండుగ జరుపుకుంటారు.
భారతదేశం యొక్క జాతీయ పువ్వు తామర. ఈ అందమైన పువ్వు నిస్సార నీటిలో వికసిస్తుంది మరియు దాని ఆకులు మరియు రేకులు నీటిపై తేలుతాయి.

భారతదేశ సాంస్కృతిక వారసత్వం చాలా గొప్పది. ప్రపంచంలోని ఏడు అద్భుతాలలో ఒకటైన తాజ్ మహల్ భారతదేశంలో ఉంది. ఈ అందమైన సమాధిని మొఘల్ చక్రవర్తి షాజహాన్ నిర్మించారు. దీన్ని నిర్మించడానికి ఇరవై సంవత్సరాలు పట్టింది మరియు ఇది ప్రపంచ ప్రఖ్యాత స్మారక చిహ్నం.

భారతదేశం యొక్క జంతువులు

భారతదేశం యొక్క ఏనుగు

ఏనుగులు శతాబ్దాలుగా భారతదేశానికి చిహ్నంగా ఉన్నాయి. ఇది ఆఫ్రికా ఏనుగు కంటే చిన్నది మరియు దీనిని సులభంగా సాధించవచ్చు. ఇది చాలా తెలివైనది. వేసవిలో శరీరాన్ని చల్లగా తన చాట చెవులను ఊపి గాలి వీచేల చెస్తుంది. దాని పెద్ద తొండములో నీటిని నింపి స్నాననికి ఝల్లును స్రుష్టిస్తుంది. ఏనుగులు శాఖాహారులు. ఇది చాలా మొక్కలు మరియు పండ్లను తింటుంది. కానీ మామిడి, కొబ్బరి, చెరకు వంటి ఉత్తమ తీపి పండ్లు ఇష్టంగా తింటాయి.
స్వాతంత్ర్యానికి ముందు, భారతదేశాన్ని అనేక రాష్ట్రాలుగా విభజించినప్పుడు, రాజ కుటుంబ సభ్యులు ఏనుగులపై ప్రయాణించేవారు. ఏనుగులను అడవుల్లో కూడా ఉపయోగించేవారు. మరియు నేటికీ ఏనుగులను వేటాడే జంతువులను ఎదుర్కొనేందుకు ఉపయోగిస్తారు. దేవాలయాలలో ఏనుగులను చూడవచ్చు. పండుగలు మరియు వివాహాలలో కూడా ఏనుగులను ఉపయోగిస్తారు.
ఈ కథలో " అంబారి " అనే పదం చెప్పబడింది, ఇది ఊరేగింపు కోసం రాజులు కూర్చొనుటకు ఏనుగుపై ఉంచబడిన పెళ్ళె వంటి కుర్చీ.

బెంగాల్ టైగర్

భారతదేశంలో చాలా అడవి పులులు ఉన్నాయి, వాటిని బెంగాల్ టైగర్ లేదా ఇండియన్ టైగర్ అంటారు. కానీ వంద సంవత్సరాల క్రితం ఉన్న పులుల కంటే నేడు భారతదేశంలో తక్కువ. పులుల చర్మము మరియు వాటి అవయవాలను పొందడానికి వేటగాళ్ళు వారిని చంపుతారు. పులులు నారింజ చర్మము పై నల్లని చారలను కలిగి ఉంటాయి

పురుషుల వేలిముద్రల మాదిరిగానే ఇవి ప్రత్యేకమైనవి. ఇతర పెద్ద పిల్లుల మాదిరిగా కాకుండా, పులులు నీటిని ఇష్టపడతాయి మరియు అవి మంచి ఈతగాళ్ళు.

ఇండియన్ కోబ్రా (పాము)

భారతదేశంలో కనిపించే కోబ్రాలు పెద్ద మరియు విషపూరితమైన పాములు. ఎవరైనా వారిపై దాడి చేసినప్పుడు, వారు వారి కంఠము యొక్క విష్ణాన్ని విసిరివేస్తాయి. హిందూ సంస్కృతిలో సర్పాలకు గొప్ప ప్రాముఖ్యత ఉంది. ప్రతి సంవత్సరం శ్రావనమాసము లో నాగ పంచమి పండుగ జరుపుకుంటారు, ప్రజలు గ్రామాలలో అడవి పాములకు పాలు త్రాగిస్తారు మరియు నాగ విగ్రహాలను కూడా పూజిస్తారు.

నెమలి

నెమలి భారతదేశ జాతీయ పక్షి. ప్రజలు దీనిని మతకర్మగా భావిస్తారు ఎందుకంటే ఇది దేవుడు కార్తికేయ వాహనం. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద ఎగిరే పక్షి. నెమలి అందమైన, నీలం, బంగారు రంగు మరియు అందమైన రెక్కలకు ప్రపంచ ప్రసిద్ధి చెందింది. ఇటువంటి అందమైన ఈకలు కేవలం మగ-నెమలికి ఉంటాయి, ఇవి ఆడ నెమళ్ళను ఆకర్షిస్తాయి.

హనుమాన్ లంగూర్

హనుమాన్ లంగూర్ కోతుల జాతి. హిందువులు వారిని హనుమంతుడి వారసులుగా భావించి వారిని గౌరవిస్తారు. హిమాలయ కొండల నుండి దక్షిణ నగరాల వరకు మొత్తం హిమాలయ శ్రేణులలో హనుమాన్ లంగూర్ కనిపిస్తుంది, ఇది సాధారణంగా దేవాలయాల దగ్గర నివసిస్తుంది, ఇక్కడ భక్తులు తినడానికి పుష్కలంగా ఇస్తారు. లంగూర్ మంచి దొంగ కూడా.

వంటకాలు మరియు సుగంధ ద్రవ్యాలు

భారతదేశాన్ని సుగంధ ద్రవ్యాల దేశం అని కూడా పిలుస్తారు ఎందుకంటే ఇక్కడ అనేక రకాల సుగంధ ద్రవ్యాలు అందుబాటులో ఉన్నాయి. భారతీయ వంటకాల్లో ఉపయోగించే ప్రధాన పదార్థాలు మరియు సుగంధ ద్రవ్యాలు:

పప్పులు

పెసర, కాయధాన్యాలు, గ్రాము, రాజ్మా వంటి అన్ని పప్పుధాన్యాలకు పప్పు అనే పదాన్ని ఉపయోగిస్తారు. ఈ పప్పులను మరియు సుగంధ ద్రవ్యాలు ఉపయోగించి జారుగ ఉండే వంటకం 'పప్పు' ను వండుతారు. పప్పు వివిధ రూపాల్లో తయారవుతుంది మరియు భారతీయ ఆహారంలో ముఖ్యమైన భాగం.

నెయ్యి

నెయ్యి వెన్నెను చిలికి మరియు పాలు యొక్క ఘన కణాలు వేడి చేసిన తరువాత తొలగించి తయారు చెస్తారు. ఇది నూనె కు బదులుగా ఉపయోగించబడుతుంది మరియు అనేక తీపి మరియు రుచికరమైన వంటకాలు నెయ్యితో తయారు చేస్తారు.

కుంకుమ

కుంకుమ పువ్వు ప్రపంచంలో అత్యంత ఖరీదైన సుగంధద్రవ్యం. ఇది సన్నని దారం ఆకారంలో ఎర్ర రంగు పువ్వులతో ఉంటుంది. దాని ఉపయోగం ద్వారా వంటకాలు పసుపు రంగులోకి మారుతాయి. ఇది చాలా తక్కువ మొత్తంలో ఉపయోగించబడుతుంది మరియు చాలా రుచికరమైన స్వాదము ఇస్తుంది. కుంకుమపువ్వును గొప్ప ఆథిత్యానికి గుర్తుగా చూస్తారు.

పసుపు

ఇది చుడటానికి కుంకుమపువ్వు లాగ ఉంటుంది. దీన్ని కూరలలో ఎక్కువగా ఉపయోగిస్తారు. దీనిని పూజలో ఉపయోగించడం శుభంగా భావిస్తారు. వివాహాల్లో, స్త్రీలు చేతులు మరియు ముఖం మీద రాసుకుంటారు.

ఎర్ర కారం

మిరపకాయ కనిపించేంత ఘాటుగా ఉంటుంది. వీటిని ఉపయోగిస్తే వంటకాలు రుచికరంగా మారుతాయి. వీటిని పప్పు మరియు కూరలలో ఉపయోగిస్తారు.

అల్లం

అల్లం వెదుల్ల నుంచి ఒచ్చే ఒక సుగంధద్రవ్యము. ఔషద విలువలు కలది. ఇది రుచికరమైనది, ఇది రుచికరమైన వంటలలో ఉపయోగిస్తారు. ఇది టీలో ఉపయోగిస్తే, తద్వారా చలి నయం అవుతుంది. ఇది చాలా చిరుతిండ్లు మరియు పానీయాలలో కూడా ఉపయోగించబడుతుంది.

మామిడి పండు

మామిడి అన్ని పండ్లలో కంటే గొప్పది. దీన్ని 'పండ్లలో రాజా అని భారతదేశంలో అంటారు. ప్రకాశవంతమైన పసుపు రంగు తో తీపిగా ఉంటుంది, దీనిని భారతదేశంలో కుల్ఫీ చేయడానికి పాలు, బాదం మరియు కుంకుమ పువ్వులలో ఉపయోగిస్తారు.


భారతదేశం గురించి వర్షం, ఎండ,
ఋతుపవనాలు మరియు అధిక గాలుల
తాతగారి వర్ణనను విన్న రవి చాలా
మంత్రముగ్ధుడవుతాడు.
దీపావళి పండుగ అప్పుడు జరిగే ఏనుగుల
ఊరేగింపు గురించి విన్నాక, రవి ఊహలు
రెక్కలు విప్పుకొని, తాను ఒక ఏనుగు
నృత్యాన్ని సొంతంగా చెయుటకు
ప్రేరేపింపబడతాడు.